కాకాణి అరెస్టుతో వైసీపీ నేతల ఆందోళన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్టుపై జిల్లాలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టినందుకు సిద్ధమయ్యారు. కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఈ మైనింగ్ కేసులో ఎటువంటి సంబంధం లేదని గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ కేసు పై అధికారులతో కమిటీ వేసి నిర్ధారణ చేసి కాకాని గోవర్ధన్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని తీర్మానించారు. అయినా ఈరోజు కేవలం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కక్షపూరితంగా కాకానిపై అక్రమంగా కేసులు బలాయించి ఆయన అరెస్టు చేశారని దానికి తగిన మూల్యం సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు సోమిరెడ్డికి చెప్పడం జరుగుతుందని సర్వేపల్లి నియోజకవర్గం వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు ఏది ఏమైనా మంచితనానికి మారుపేరు పేదవారికి అండదంటలుగా ఉంటే కాకాని గోవర్ధన్ రెడ్డి లాంటి వారిని అరెస్టు చేయటం సమంజసం కాదని ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టినటువంటి వారు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా వాటిని ప్రశ్నించిన నాయకులను కార్య కర్తలను అక్రమంగా కేసులు బనాయించి

2

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 27, మే -2025 4 పేజీలు

మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ వేమిరెడ్డి, మంత్రి నిమ్మల

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:కడపలో రేపటి నుంచి ప్రారంభం కానున్న తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, మహానాడు సమన్వయ కమిటీ, ఆర్థిక కమిటీ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కడపలో మహానాడు నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను సోమవారం ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. సభా ప్రాంగణంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో ఏర్పాట్లపై చర్చించారు. ప్రధాన వేదిక వద్ద చేపట్టిన పనులను పరిశీలించి పలు సూచనలు అందజేశారు. చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు నిర్వహించాలని ఆయన సూచించారు. ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక నాయకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఏర్పాట్ల పరిశీలనలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, బెజవాడ వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

మహానాడు నిర్వహణపై నేతలతో ఎంపీ వేమిరెడ్డి భేటీ

కడప మహానాడు ఏర్పాట్లపై నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, మహానాడు సమన్వయ కమిటీ, ఆర్థిక కమిటీ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నేతలతో భేటీ అయ్యారు. సోమవారం కడపలోని ఆర్‌అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర పురపాలక శాఖమంత్రి పొంగూరు నారాయణ,మంత్రి మండిపల్లి రాంప్రసాద్, విజయభాస్కర్‌రెడ్డి, నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఇతర నాయకులు తదితరులతో కలసి మహానాడు ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులకు కల్పించాల్సిన వసతులు, ఏర్పాట్లు, ఇతర అంశాలపై మాట్లాడారు. అలాగే నెల్లూరు నుంచి వచ్చే వారికోసం తీసుకోవాల్సిన అంశాలపై మాట్లాడారు. ఎక్కడా ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కూడా ప్రత్యేకంగా మాట్లాడి ఏర్పాట్లపై వివరాలు ఆరా తీశారు.

ప్రజలు సంతృప్తిచెందేలాఅర్జీలనుపరిష్కరించాలి- జిల్లా కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:ప్రజలుసంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్వో ఉదయభాస్కర్‌రావు, డిపివో శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సిఇవో విద్యారమ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండావెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులుచర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.ప్రతిఅర్జీనికూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యనుఎందుకు పరిష్కరించలేకపోతున్నారోఅర్జీదారులకు వివరించాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 407 అర్జీలుప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 407 అర్జీలను ప్రజలు అందజేశారు.వీటిలోఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 133, మున్సిపల్‌శాఖకు సంబంధించి17,సర్వేకు46,పంచాయతీరాజ్‌శాఖకు 16, పోలీసుశాఖకు 52, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 31 అర్జీలు అందాయి.ఈఅర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులనుఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

అమర వేదగిరి టీడీపీలో చేరిక

- కావలి అభివృద్దే నా ధ్యేయం
- పరిశ్రమల రాకతో యువతకు భారీగా ఉద్యోగాలు
- జూన్ 3న సంవత్సర పాలన లో జరిగిన వాటిని వివరిస్తాను
- కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-కావలి :కావలి పట్టణ 33వ వార్డు అధ్యక్షులు జ్వాల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు అమర వేదగిరి సుబ్బారాయుడు గుప్తా తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి పట్టణం ఏఎన్ఆర్ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆయనకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డు నాయకులు, తెలుగుదేశం కార్యకర్తల కష్ట ఫలితంతో 553 ఓట్ల మెజారిటీ ఈ వార్డులో రావడం జరిగిందన్నారు. నా మీద నమ్మకంతో, ఈ కావలికి సేవ చేస్తాను అన్నటువంటి నమ్మకంతో నాకు మెజారిటీ ఇచ్చినందుకు ఈ వార్డు సంబంధించినటువంటి ప్రతి ఒక్క వ్యక్తికి శిరస్సు వంచి నమస్కరిస్తు న్నానన్నారు. కావలి తెలుగుదేశానికి కురువృద్ధులు సుబ్రహ్మణ్యం అని, ఆయన సతీమణి కౌన్సిలర్ గా, ఆయన కౌన్సిలర్ గా తెలుగుదేశం ఆవిర్భావం నుంచి తెలుగుదేశం కుటుంబ సభ్యుడిగా ఉన్నారన్నారు. చంద్ర

2

అధికారం ఉంటే రామ లక్ష్మణులు.. లేకుంటే బద్ధ శత్రువులు.!

విశాలాంధ్ర-కావలి :అధికారం ఉన్నప్పుడు రామ లక్ష్మణులా అన్నారు. అధికారం పోయాక బద్ధ శత్రువులయ్యారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని దోచుకోంది నీవు అంటే నీవు అని ప్రెస్ మీట్ లు పెట్టి మరీ దుమ్మెత్తి పోసుకున్నారు. దీంతో కావలి నియోజకవర్గంలో రాజకీయాలు రంగులు కూడా మారుతున్నాయి. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు అన్నీ తామై వ్యవహరించిన నేతలు ఇప్పుడు పక్కదారులు చూస్తున్నారు.జగన్ అంటే మా ప్రాణం,మా గుండె అన్న నేతలు సైతం సైకిల్ పార్టీకి జై కొట్టేందుకు సిద్దం అయిపోతున్నారట. విషయం ఏమిటంటే వైసీపీ ప్రభుత్వ హయాంలో అర్ధరాత్రి గుట్టు చప్పుడు కాకుండా అమృత పైలాన్‌ను కూల్చి వేయటంతో ఇప్పుడు ఆ కేసును ఆ ఎమ్మెల్యే చాలెంజ్‌గా తీసుకొని నిందుతులను అరెస్ట్ చేయించడంతో అక్కడ ప్యాన్ పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతుందట. అధికారం ఉన్నప్పుడు చెలరేగిపోయిన ఆ రామ లక్ష్మణులు ఇప్పుడు ఒకరి మీద ఒకరు కయ్యాలు దోచుకుంటున్నారట. అసలు ఆ రామ, లక్ష్మణులు ఎవరు, ఆ నియోజకవర్గంలో ఏమి జరిగిందో, జరుగుతుందో తెలియాలంటే ఈ స్టోరీ చదవండి.

నెల్లూరు జిల్లాలో రాజకీయాల్లో పరిణితి చెందిన నియోజకవర్గం కావలి. ఇక్కడ రాజకీయంగా, సామాజికంగా, మేధావులు, వ్యాపారస్తులు,రైతులతో కలగలిసి ఉంటుంది. అయితే ఇక్కడ రాజకీయాలు ఇప్పుడు ఊసరవెల్లిలా రంగులు మార్చుకుంటుంది. గత ప్రభుత్వంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్య అనుచరుడుగా మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి ఇక్కడ చక్రం తిప్పేవారు. ఈయనే కావలి నియోజకవర్గంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని అన్నీ తానై వ్యవహరించిన పరిస్థితి లేకపోలేదు.అప్పట్లో ప్రభుత్వ స్థలాలు కబ్జా, గ్రావెల్ మాఫియా, రియల్ ఎస్టేట్ వ్యాపారాలలో రామ లక్ష్మణులు అంటూ చెప్పుకొనే ప్రతాప్ కుమార్ రెడ్డి, సుకుమార్ రెడ్డి కోట్లు దోచేసారన్న వార్తాలు ఇప్పటికీ షికార్లు చేస్తున్న పరిస్థితి ఉంది. అయితే కావలి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులతో రూ.80 కోట్లు మంజూరు కాగా దానికి చిహ్నంగా ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం 2018 జనవరి 11వ తేదీన అమృత పైలాన్ స్థూపాన్ని కావలిలో నిర్మించి అప్పటి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అయితే ఆ పైలాన్ శిలాఫలకంలో ఆనాటి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేరు వేయలేదని, ప్రోటోకాల్ పాటించలేదని నెపంతో ప్రభుత్వం మారాక 2020 ఏప్రిల్ 11వ తేదీ అర్ధరాత్రి గుట్టు చప్పుడు కాకుండా ఆ పైలాన్‌ను ధ్వంసం చేశారు.అయితే ఆ స్థలాన్ని ప్రెస్ క్లబ్‌కు కేటాయిస్తున్నట్లు ఆనాటి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఆనాడు పైలాన్ ధ్వంసం అయినట్లు అప్పటి కమిషనర్ వెంకటేశ్వర్లు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, సుకుమార్ రెడ్డి, మరికొంతమంది వైసీపీ నేతలపై కేసులు నమోదు చేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డికి బెయిల్ రాగా కొందరు పరారీలో ఉన్నారు. అధికారం ఉన్నప్పుడు రెచ్చిపోయిన వైసీపీ నేతలు అధికారం పోగానే పక్కదారులు చూస్తున్నట్లు తెలుస్తోంది. అధికారాన్ని అడ్డం పెట్టుకుని కావలిలో షాడో ఎమ్మెల్యేగా వ్యవహరించిన

2

అమర వేదగిరి టీడీపీలో చేరిక

(మొదటి పేజీ తరువాయి)

బాబు నాయుడు ఆయన ఇంటి ముందుకు వచ్చి, సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు అంటే ఆయన యొక్క నిబద్ధత, ఆయన క్రమశిక్షణ అంత గొప్పదన్నారు. ఆయన్ని స్ఫూర్తిగా తీసుకొని రాజకీయంలో మేము కూడా అడుగు పెట్టామని అన్నారు. వేదగిరి చాలా కాలం నుంచి నాకు ఒక మంచి మిత్రుడు అని, ఎక్కడ కనిపించినా ఆత్మీయంగా, మనసారా పలకరించే వ్యక్తి అని అన్నారు. కావలి కనకపట్నం దిశగా అడుగులు వేస్తుందని, కావలిని అనుసంధానం చేసుకుని కొన్ని వందల కంపెనీలు కావలికి వస్తున్నాయని, దీనికి ముఖ్య కారణం జవహర్ భారతి కళాశాలను ఏర్పరిచి కొన్ని లక్షల మందికి జీవితాన్ని ఇచ్చిన దొడ్ల రామచంద్ర రెడ్డి ఒకరని, వ్యాపారాలు ప్రారంభించి అనేకమందికి ఉపాధి కల్పిస్తున్న వైస్యులు ఇంకొకరిని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దయవల్ల మన కావలిలో ఎయిర్పోర్ట్ వస్తుందని, దగ్గరలో రామాయపట్నం పోర్ట్ వచ్చిందని, ఈరోజున బిపిసిఎల్ కంపెనీ వస్తుందన్నారు. రామాయపట్నం పక్కన ఇండో సోలార్ కంపెనీ 24వేల కోట్లతో రాబోతుందన్నారు. 8.5 కిలోమీటర్ల పొడవున్న ఈ కావలి ట్రంక్ రోడ్డు వ్యాపారపరంగా విస్తరిస్తే మొట్టమొదట లబ్ది చేకూరేది మన కావలి వైశ్య వ్యాపారస్తులకే అని అన్నారు. యువతకు భారీగా ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఆరు సంవత్సరాలుగా మున్సిపాలిటీ ఎన్నికలు జరగక కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులు ఆగిపోయాయన్నారు. త్వరలోనే కావలి మున్సిపాలిటీ ఎన్నికలు జరగబోతున్నాయని తెలిపారు. కావలిని అభివృద్ధి చేయాలని తపన ఉన్నటువంటి వారినందరిని కూడా ఈరోజు తెలుగుదేశం పార్టీలోకి చేర్చుకోవాలి, వారి సలహాలు కూడా ఈ కావలి అభివృద్ధి కోసం తీసుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. గతంలో యాదగిరి ఈ కావలిలో కౌన్సిలర్‌గా పనిచేసినటువంటి అపారమైన అనుభవం ఉందని, అధికారులతో మాట్లాడేటువంటి చనువు ఉందని, పేదవాళ్ళకు పని చేయాలనే తపన ఉందని, అందుకే మాతో నడవగలిగితే మేము చేసేటువంటి యజ్ఞానికి ఆయన శక్తి కూడా తయారైతే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నా వ్యాపారాలను వదిలి నేను ఒక సేవకుడిగా సేవ చేయాలని వచ్చానన్నారు. జూన్ 3వ తేదీన కావలి లో సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తాను. గత ఐదు సంవత్సరాలలో జరిగిన విధ్వంసాన్ని తెలపబోతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారం ఉంటే రామ లక్ష్మణులు.. లేకుంటే బద్ధ శత్రువులు.!

(మొదటి పేజీ తరువాయి)

ఆ నేత సైతం పార్టీ మారేందుకు సిద్ధమైయ్యారట. అధికారం ఉన్నప్పుడు రామ,లక్ష్మణులు బిరుదులతో కావలిలో ప్రతాప్ కుమార్ రెడ్డి పై ఈగ వాలిన నేనున్నానంటూ ముందుకొచ్చి అవతల వాళ్ళపై సుకుమార్ రెడ్డి విరుచుకుపడుతున్నారు. ఇప్పుడు ఆ రాముడు పైనే నీవల్లే కావలిలో అరాచకాలు జరిగాయంటూ పైలాన్ ధ్వంసం చేసామంటూ మీడియా ముందుకు వచ్చి తెలియజేయడం కావలి ప్రజలను ఆశ్చర్యాన్ని గురిచేసింది. మరి పైలాన్ ధ్వంసం చేసినప్పుడు ఇన్ని రోజులు తెలియనట్లు ఉన్న సుకుమార్ రెడ్డి కేసులు పెట్టడంతో అకస్మాత్తుగా నా ప్రమేయం ఏమీ లేదని అంతా ప్రతాప్ కుమార్ రెడ్డి కనుసన్నల్లోనే జరిగిందంటూ కమ్మ సామాజి వర్గం పై కక్ష పెంచుకొని ఆయనే ఆ పైలాన్ ధ్వంసంకి కారణం అని ప్రతాప్ కుమార్ రెడ్డి చేసిన అవినీతి మొత్తం ఆధారాలతో సహా బయట పెడతానని అప్రూవర్ గా మారిపోయి సత్య హరిచంద్రుడు లెక్క మాట్లాడడం ఆశ్చర్యానికి గురి చేసిందని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు మాత్రం పార్టీ అధికారం ఉన్నప్పుడు అడ్డదారుల్లో దోచుకొని అధికారం పోగానే ప్రతాప్ కుమార్ రెడ్డిపై అబండాలు వేయటం మంచి పద్ధతి కాదని నీ బండారం మొత్తం త్వరలోనే బయటపెడతామని బహిరంగ విమర్శలు చేస్తున్నారట.

తమ్ముళ్లు మధనపడుతున్నారట.

మొత్తం మీద ఫైనాన్స్ ధ్వంసం కేసు కావలి రాజకీయాలను మలుపు తిప్పుతున్న పరిస్థితి ఉందట. అధికారం ఉన్నప్పుడు టిడిపి నేతలపై అక్రమ కేసులు, దౌర్జన్యాలు, దాడులు,భూ ఆక్రమణలు చేసిన ఆ నేతలను పార్టీలోకి తీసుకుంటే వాళ్ల అవినీతి మరకలు పార్టీకి అంటిస్తే పార్టీ కి చెడ్డ పేరు వచ్చే పరిస్థితి ఉందని తెలుగు,తమ్ముళ్లు లోలోన మదన పడుతున్నారట. 2024 ఎన్నికల్లో కావలిలో 30 వేల పైన మోజారిటీ వచ్చిందంటే ఇలాంటి నేతలు చేసిన అరాచకాలు కూడా ఒక కారణం అని ప్రజాసంఘాలు బహిరంగంగానే తెలుపుతున్నారు. దీంతో తెలుగు తమ్ముళ్లు ఇప్పటి వరకు కావలి తెలుగుదేశం పార్టీలో ఇలాంటి నేతలు లేరని ఇలాంటి వారిని చేర్చుకుంటే వారితో భాగస్వామ్యం ఉందనే ఆలోచన ప్రజలలోకి వెళ్లే పరిస్థితి లేకపోలేదని తమ్ముళ్లు గుసగుసలు ఆడుకుంటున్నారట. చూడాలి రాబోయే రోజుల్లో కావలిలో రాజకీయ పరిణామాలు ఏ వైపు మలుపు తీసుకుంటాయో వేచి చూద్దాం.

కాకాణి అరెస్టుతో వైసీపీ నేతల ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

అరెస్టు చేయటం కేసులు లేని వారిపై తప్పుడు రిపోర్టులను తయారుచేసి వారి కేసులో ఇరికించడం వీరికి పరిపాటయింది. ఏది ఏమైనా భవిష్యత్తులో రాష్ట్రం ప్రజలుటీడీపీకి సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని సర్వేపల్లి నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

జాన్ వెస్లీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం

విశాలాంధ్ర-కందుకూరు: ఉలవపాడు మండలం , బద్దిపూడి గ్రామం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు తాటిపర్తి జాన్ వెస్లీ గత కొంతకాలంగా పక్షవాతంతో బాధ పడుతూ ఇంటిదగ్గరే ఉంటున్నాడనే విషయాన్ని తెలుసుకున్న కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం సోమవారం బద్దిపూడి గ్రామంలోని జాన్ వెస్లీ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జాన్ వెస్లీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని , అధైర్య పడవద్దని శివరాం భరోసా ఇచ్చారు. శివరాం వెంట నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , ఉలవపాడు మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చేజర్ల వెంకట్రామిరెడ్డి , కందుకూరు నియోజకవర్గం యస్ సి సెల్ కార్యదర్శి దువ్వూరి రమేష్ చంద్ర , ఆలూరి ఆనంద్ , కో - ఆపరేటివ్ ఫిషర్ మ్యాన్ సొసైటీ అధ్యక్షులు కుడుముల మోషే , కుడుముల శ్యాంసన్ తదితరులు ఉన్నారు.

కాకాణి కేరళలో బాడీ మసాజ్ చేయించుకుంటూ దొరికిపోయాడంట : సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి ఎద్దేవా

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: గోవర్ధన్ రెడ్డి ప్రమేయం లేకుండానే అక్రమ మైనింగ్ జరిగిందని వైసీపీ నేతలు చెబుతారాటీడీపీ నాయకులు,కార్యకర్తలు, అమాయకులపై తప్పుడు కేసులు పెట్టి జైల్లో వేయించాడు.జర్నలిస్టులను కూడా వదిలిపెట్టలేదు.ఐదేళ్లూ లెక్కకు మించి పాపాలు చేశాడు.ఇప్పుడు ఫలితం అనుభవిస్తున్నాడు అని పొదలకూరులో మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూమాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కేరళలో పోలీసులకు చిక్కాడని ఈ రోజు సాక్షి పత్రికలో చదివా కేరళలో సేదతీర్చుకుంటుంటేపోలీసులు అరెస్ట్ చేశారంట.అక్కడ ఒక బాడీ మసాజ్ సెంటర్ లో దొరికాడని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోందిఇప్పటి వరకు 55 రోజులుగా అజ్ఞాత వాసం. ఈ రోజు నుంచి జైలు వాసం గడపబోతున్నాడు గోవర్ధన్ రెడ్డిపై పోలీసులు అక్రమ కేసు బనాయించారంటూ వైసీపీ నేతలు తెగ బాధపడిపోతున్నారు.కాకాణికి సంబంధం లేకుండా వరదాపురం రుస్తుం నుంచి 60 వేల టన్నుల క్వార్ట్జ్ తరలిపోయిందా మొగళ్లూరు, దేగపూడిలో అక్రమ మైనింగ్, తోడేరులో డంపింగ్ గోవర్ధన్ రెడ్డికి తెలియకుండానే జరిగాయా మంత్రిగా వ్యవహరించిన కాకాణిప్రమేయం లేకుండా ఆయన సొంత మండలం పొదలకూరులో ఇల్లీగల్ మైనింగ్, డంపింగ్ జరిగాయాజీపీఎస్ లొకేషన్ ఆధారంగా పక్కా ఆధారాలతో అక్రమ మైనింగ్ గుట్టు రట్టు చేశాం..భారీ యంత్రాలు, పేలుడు పదార్థాలు, డంపర్లను మీడియాకు చూపించాంకలెక్టర్, ఎస్పీ నుంచి సీఎస్, డీజీపీ వరకు, చివరకు ప్రధాన మంత్రికి కూడా ఆధారాలతో సహా ఫిర్యాదులు పంపాంప్రధానమంత్రి కార్యాలయం స్పందించిన తర్వాత వరదాపురంలో మైనింగ్ ఆగిందిఇవన్నీ అబద్ధమని వైసీపీ నాయకులు చెబుతారా ప్రత్యక్ష సాక్ష్యాలు, పక్కా ఆధారాలతో నమోదు చేసిన కేసులో ఈ రోజు కాకాణి ముద్దాయిగా ఉన్నాడు వైసీపీ ఐదేళ్ల పాలనలో గోవర్ధన్ రెడ్డి సాగించిన అరాచకాల్లో ఈ అక్రమ మైనింగ్ దందా ఒక భాగం మాత్రమే 2014 నుంచే కాకాణి గోవర్ధన్ రెడ్డి నేరాలు ఘోరాలు, దందాలు కొనసాగుతున్నాయి.2019లో వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత కాకాణి అవినీతి, అరాచకాలు, దందాలకు అంతే లేకుండా పోయిందిచేసిన పాపాలకు ఈ రోజు ఫలితం అనుభవిస్తున్నాడు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అనేక మందిపై తప్పుడు కేసులు బనాయించి రోజుల తరబడి జైల్లో పెట్టించాడు.చివరకు జర్నలిస్టులను కూడా వదిలి పెట్టకుండా జైలుకు పంపించాడుఆ రోజు జైళ్లలో మగ్గిపోయిన వారికి కుటుంబాలు లేవాభార్యాపిల్లలు లేరా నాపై 18 అక్రమ కేసులు పెట్టించాడు.మా పార్టీ నాయకులనుఅక్రమ కేసులతో వేధించాడు. ఆస్తులను ధ్వంసం చేయించాడు కోడూరులో రొయ్యల గుంతలు ధ్వంసం చేయించి 1.50 కోట్ల విలువైన రొయ్యలను సముద్రంలోకి వదిలిపెట్టించాడు కంటేపల్లిలో సెల్ ఫోన్ టవర్లు, చెముడుగుంటలో లారీ కాటా కూలగొట్టించాడు. నల్లబాళెంలో పైపులైన్లు ధ్వంసం చేయించి 15 ఎకరాల సంపంగి తోటల్ని బీడు పెట్టించాడు పొదలకూరులో దుకాణాల ముందు పట్టలు వేసుకున్నారని 16 మంది ఆర్యవైశ్యులను14 రోజులు జైలులో పెట్టించాడు.కాకాణి సాగించిన భూదందాకు అండగా నిలిచిన ముగ్గురు తహసీల్దార్లు, 10 మందికి పైగా రెవెన్యూ సిబ్బంది సస్పెండ్ అయ్యారు..వేలాది ఎకరాల భూములరికార్డులుమారిపోయాయి ఒక్క సర్వేపల్లిలో తప్ప జిల్లాలోని మరే నియోజకవర్గంలో ఈ స్థాయిలో అరాచకాలు జరగలేదు తప్పుడు పనులు చేసి జైలుకు పోతున్న కాకాణి గోవర్ధన్ రెడ్డిపై వైసీపీ నేతలు సానుభూతి చూపడం దురదృష్టకరంనోటికొచ్చినట్టు మాట్లాడాడు. తల్లిదండ్రులను, కుటుంబసభ్యులను ఘోరమైన భాషతో దూషించాడు నేను మత్తుపదార్థాలుతీసుకుంటానంట..క్లబ్బుల్లో కూర్చుంటానంట.. వళ్లు కొవ్వెక్కిపోయి నా గురించిచాలా దారుణంగా మాట్లాడాడు. ఒకటికి రెండు సార్లు బేరియాట్రిక్ సర్జరీలు చేయించుకుని వంటికి పట్టిన కొవ్వు తీయించుకున్నా పూర్తిగా కరగలేదుఇప్పుడు ఆ కేరళలో కొవ్వు తగ్గించుకునే ప్రయత్నం చేసి పోలీసులకు దొరికిపోయాడు దేవాలయాలు లాంటి న్యాయస్థానాలున్నాయి.ఎవరు తప్పు చేసినా శిక్షి తప్పదని సోమిరెడ్డి అన్నారు.

భూ సమస్యను పరిష్కరించాలని నిరసన

విశాలాంధ్ర-కావలి: భూ సమస్య పరిష్కరించాలని ఓ కుటుంబం నిరసన చేపట్టింది. ఈ ఘటన నెల్లూరు జిల్లా కావలిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కావలికి చెందిన గడ్డం తిరుపతయ్య తన భూ సమస్యను పరిష్కరించాలని బోగోలు మండల తహసీల్దార్‌కు ఎన్నో రోజులుగా విజ్ఞప్తి చేస్తున్నారు. అయినప్పటికీ సమస్యలను పరిష్కరించకుండా తీవ్ర ఆలస్యం చేస్తున్నారని సోమవారం కుటుంబ సభ్యులతో కలిసిన నిరసన వ్యక్తం చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కారం నిర్వహిస్తున్న కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద రోడ్డుపై బైఠాయించారు. రాజకీయ భూ బకాసురుల నుంచి తమను కాపాడాలని మొరపెట్టుకున్నారు.ప్రశ్నిస్తే తమపైనే వ్యతిరేకంగా నిసీఎం కార్యాలయానికి పంపుతామనడం అమానుషమన్నారు.

అక్రమ కేసుల్లో టిడిపి నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి హెచ్చరిక

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: తిరుపతి జిల్లా వెంకటగిరిలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అక్రమ అరెస్టుపై వైఎస్ఆర్సిపి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డితో కలిసి వైసిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ అబద్ధపు స్టేట్మెంట్ ఆధారంగా మైనింగ్ విషయంలో పోలీసులు గోవర్ధన్ రెడ్డి పైఅక్రమ కేసు నమోదు చేశారన్నారు.కాకాణి గోవర్ధన్ రెడ్డిపై నమోదు చేసిన కేసు ఒక ఫాల్స్ కేసు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గోవర్ధన్ రెడ్డిని నిర్బంధించాలనే ఒకే ఒక్క ఉద్దేశంతో ఈ ఫాల్స్ కేసు నమోదు చేశారని మండిపడ్డారు. ఈ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డితో పాటు మరో ఇద్దరిపై కూడా అక్రమ కేసులు నమోదు చేశారన్నారు.ఎవరో ఒకరి వద్ద అబద్ధపు స్టేట్మెంట్ రికార్డు చేసిదాని ఆధారంగా కాకాణి పై పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని దుయ్యబట్టారు. ఈ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఏ-4గా చేర్చికూటమినేతలు బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.అనంతరం కాకాణిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు పలు సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని దుయ్యపెట్టారు.మాజీ మంత్రిగా, శాసన సభ్యులుగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎన్నోఉన్నత పదవులు అధిరోహించినవ్యక్తిని ఈ విధంగా నిర్బంధించడం దుర్మార్గమన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ కనుసనల్లో సైదాపురంలో అడ్డగోలుగా మైనింగ్ జరుగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ విధంగా ప్రతిపక్ష పార్టీ నేతలను అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతచిన్న చిన్న నాయకులు చేసిన తప్పులకు ఇప్పుడున్న మంత్రులను ఎమ్మెల్యేలను అరెస్టు చేయాలని భావిస్తే ఒక్కరు కూడా బయట తిరగలేరని హెచ్చరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అక్రమ కేసులకు భయపడదని.. వాటన్నింటిని చట్టబద్ధంగా ఎదుర్కొంటామన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినహామీలుఅమలు చేయకపోవడంతోవాళ్ళు రోడ్ల మీదకు వస్తే నిలదీసేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఈ ఏడాది కాలంపూర్తయిన సందర్భంగాజూన్ 4వ తేదీను వెన్నుపోటు దినంగా పాటించాలని ఇప్పటికే మా అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐఐటి తిరుపతిలో ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్థులకు ప్రతిష్టాత్మక పరిశోధనా ఇంటర్న్‌షిప్

విశాలాంధ్ర-కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్, కందుకూరు చెందిన బి.టెక్ కంప్యూటర్ సైన్స్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విద్యార్థినులు గంగపట్ల మాహితా మరియు చుండూరి సమ్యూక్త చౌదరి, ఐఐటి తిరుపతిలోని కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ప్రొఫెసర్‌డా. సి. హెచ్. విష్ణు పరిశోధన బృందంలో రెండు నెలల కాలానికి పరి శోధనా ఇంటర్న్‌షిప్ సాధించారు. ప్రకాశం కళాశాల మరియు విద్యార్థుల పరిశోధనాపరమైన ప్రతిభకు ఇది విలువైన గుర్తింపుగా నిలిచింది. ఈ సందర్భంగా కాలేజ్ టెక్నికల్ డైరెక్టర్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఇది ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్ విద్యా స్థాయికి, పరిశోధనపరమైన విజన్‌కు అద్దం పడే గొప్ప ఘనత. విద్యార్థుల పరిశోధనా సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి కాలేజీలో ఏఐ ఇన్నొవేషన్ ల్యాబ్ స్థాపించబడింది. అలాగే, గూగుల్ క్లౌడ్ కంప్యూటింగ్ మరియు జర్మన్ రోబోటిక్ సెంటర్‌లతో యం.ఓ.యు లు కుదుర్చుకుని, విద్యార్థుల ప్రయోజనాలపై దృష్టి పెట్టాం," అని వివరించారు. విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించిన అకడమిక్ డీన్ డా. ముప్పా లక్ష్మణరావును ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ప్రిన్సిపల్ డా. చదలవాడ రవికుమార్ మాట్లాడుతూ, "ఐఐటి తిరుపతి వంటి ప్రతిష్టాత్మక పరిశోధన సంస్థలో మా విద్యార్థులు ఇంటర్న్‌షిప్ సాధించడం, కాలేజ్ విద్యా ప్రమాణాల నాణ్యతను ప్రతిబింబిస్తున్నదే కాక, ఇతర విద్యార్థులకు కూడా ఆదర్శంగా నిలుస్తుంది," అని పేర్కొన్నారు.వైస్ ప్రిన్సిపల్ వరపర్ల హరి బాబు మాట్లాడుతూ, "ఇలాంటి విజయాలు విద్యార్థుల తపన, అధ్యాపకుల నిబద్ధత, కాలేజ్ దూరదృష్టిని ప్రతిఫలిస్తాయి. పరిశోధన, అభ్యాస పరంగా ఎదుగుదల కోసం కాలేజీ ఎప్పటికప్పుడు ఉత్తమ వనరులు కల్పిస్తోంది. ఈ ఇంటర్న్‌షిప్ మా విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడనుంది," అని తెలిపారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని, కళాశాల అధ్యాపక వర్గం మరియు విద్యార్థులు మాహితా మరియు సమ్యూక్త చౌదరిలను హృదయపూర్వకంగా అభినందించారు. వారిద్దరూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

గ్రీవెన్స్ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి

విశాలాంధ్ర - దగదర్తి : మండల కేంద్రం దగదర్తి లో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి సోమవారం పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని అన్నీ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. మరలా వచ్చే సోమవారం నాటికి ప్రజల అర్జీలను పరిష్కరించి అదే అర్జీదారులు రాకుండా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాని తెలిపారు. అధికారులు భాగా పనిచేసి కూటమి ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే కు మంచిపేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటరీ రైతు ప్రధాన కార్యదర్శి జలదంకి శ్రీహరినాయుడు, మండలపార్టీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, మండల యూనిట్ ఇంచార్జి పులిసీనయ్య, మండల టీడీపీ నాయకుడు గున్నంరెడ్డి హరికిషోర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జి పాపాన మల్లికార్జునరెడ్డి, మండల యూనిట్ ఇంచార్జి పొంకం ప్రతాప్, మాజీ వైస్ ఎంపిపి మారుబోయన గోపాల్, మండల తెలుగుయువత అధ్యక్షులు వడ్డే వినయ్, అన్నీ గ్రామాల టీడీపీ గ్రామ పార్టీల అధ్యక్షులు, సాగునీటిసంఘ అధ్యక్షులు, టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో నాలుగు పర్యాటక కేంద్రాల్లో యోగా అవగాహన కార్యక్రమాలు : కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో యోగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు మెరుగైన జీవన విధానం, ఆరోగ్య ప్రయోజనాల కోసం యోగా ప్రాముఖ్యతను ప్రతిఒక్కరికీ వివరించి యోగసనాల పట్ల ఆసక్తి కల్పించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఈనెల 28న నెల్లూరు నగరంలోని స్వర్ణాల చెరువు వద్ద, జూన్ 6న మైపాడు బీచ్ వద్ద, జూన్ 10న ఉదయగిరి ఆలయం వద్ద, జూన్ 16న పెంచలకోన వద్ద ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు యోగాసనాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు చెప్పారు. యోగాలో నిష్ణాతులైన గురువులచే యోగాసనాలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ప్రతి పర్యాటక కేంద్రంలో కూడా సుమారు 1000మంది యోగా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజలు అందరిని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసేలా అన్నిశాఖల అధికారులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు.

కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్ట్‌కు బులగాకుల అనిల్ కుమార్ రెడ్డి ఖండన



విశాలాంధ్ర-కలువాయి: కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు, కలువాయి జడ్పిటిసి సభ్యులు బి. అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు, ఆయన మాట్లాడుతూ మైనింగ్ విషయంలో కాకాని గోవర్ధన్ రెడ్డి గారికి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఎలాంటి సంబంధం లేదుఅని. ఎవరో ఇచ్చిన అబద్ధపు వాంగ్మూలం ఆధారంగా కాకాని గోవర్ధన్ రెడ్డి గారిని అరెస్ట్ చేయడం దుర్మార్గం. రుస్తుం మైన్స్ లో ఎలాంటి అక్రమాలు జరగలేదని మైనింగ్ శాఖ జాయింట్ ఇన్స్పెక్షన్ లో తేలిందిఅని,అయినా కక్షపూరితంగా కాకాని గోవర్ధన్ రెడ్డి ని ఈ కేసులో తప్పుడు సెక్షన్ల జోడించి అరెస్టు చేశారు.చంద్రబాబు ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలులో విఫలమై డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు,రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో వైఎస్సార్సీపీని టార్గెట్ చేశారుసూపర్ సిక్స్ పథకాల ఊసు లేదు కానీ మా పార్టీ వారిని వందల మందిని జైలు పాలు చేస్తున్నారు, ఇంత దారుణమైన పాలన ఎన్నడూ చూడలేదుప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశం కూటమి ప్రభుత్వానికి లేదుకక్షసాధింపులు, వేధింపులు, దాడులు, దౌర్జన్యాలతో ఏడాది కాలం గడిపారు వ్యక్తిగత కక్షలు, అరెస్టులు దారుణంప్రజలన్నీ గమనిస్తున్నారు, తగిన బుద్ధి చెప్పే రోజు అతి త్వరలోనే ఉంది అని అన్నారు. ఈరోజు ప్రతిపక్ష పార్టీ నేతలు అధికార పార్టీ ఇచ్చిన హామీల గురించి ప్రశ్నిస్తున్నారన్న ఒకే ఒక్క కారణంతో వారిపై అక్రమ కేసులు పెట్టి ప్రజలను కూడా భయభ్రాంతులను గురి చేస్తున్నారని ఇది అప్రజాస్వామ్యకం అన్నారు.

విద్యార్థికి అభినందనలు

విశాలాంధ్ర-కలువాయి: మండల కేంద్రమైనకలువాయిలోని ఎంపీపీ ఎస్ కలువాయి (మెయిన్) పాఠశాల లోని విద్యార్థి సత్తు ప్రేమ్ కుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు ఎంపిక కావడం జరిగినట్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. ఈశ్వరయ్య మాట్లాడుతూ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని చేర్పిస్తేనే ఇలా గురుకుల పాఠశాల, నవోదయ పాఠశాలకు విద్యార్థులను ఎంపికై అయ్యేలా ఉపాధ్యాయులందరూ కృషిచేసి ఆ విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించేలా చేస్తామని తల్లిదండ్రులకు తెలియజేశారు.విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం విద్యా కానుక డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకం మొదలగునవి సౌకర్యాలను గురించితెలియజేశారు, సత్తు ప్రేమ్ కుమార్‌ను మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు ఎల్.రాజశేఖర్ బాలమ్మ లక్ష్మి అభినందనలు తెలియజేశారు.

పొదుపు మహిళలతో సమైక్య సమావేశం

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైన కలువాయి లో స్థానిక పొదుపు (సంఘమిత్ర) కార్యాలయం నందు సోమవారం రోజు అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించి, పొదుపు రుణాలు,రికవరీ, ఎం కె ఎస్ పి, తదితర విషయాలపై మీటింగ్ నిర్వహించారు, కార్య క్రమంలో, వివోఎస్‌లు, మహిళ అధ్యక్షులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన సిపిఐ నేతలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఒకటో డివిజన్ నారాయణరెడ్డి పేటలోని పలు సమస్యలపై మున్సిపల్ కమిషనర్ నందన్ ని కలిసి వినతి పత్రం ఇచ్చిన సిపిఐ నాయకులు.ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్ మాట్లాడుతూ నారాయణరెడ్డి పేటలో రోడ్లు సరిగా లేవు గుంటలమయం సైడ్ కాలవలు సరిగా లేవు అక్కడక్కడ ఉన్న సైడ్ కాలవల్లో మురికి నీరు, చెత్తాచెదారం నిల్వ వల్ల దోమలు విపరీతంగా ఉన్నాయి ఈ దోమల వల్ల స్థానిక ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు అయితే పారిశుద్ధ్య కార్మికుల కొరత ఉంది దాదాపు పది వేల మంది జనాభా కలిగిన ఈ డివిజన్లో పారిశుద్ధ కార్మికులు చూస్తే ముగ్గురే కనీసం పది మందైన ఉండాల్సిన పారిశుద్ధ కార్మికులు లేకపోవడం దారుణం మున్సిపల్ శాఖ అధికారులు మంత్రి నారాయణఈ సమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా ఈడివిజన్ చాలాచోట్ల గుంటలమయం రోడ్లు వేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జియా, షబ్బీర్, షాహుల్, సుభహాన్,రియాజ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

చెత్త పాయింట్‌ను తొలగించి హెచ్చరిక బోర్డును ఏర్పాటు

(విశాలాంధ్ర వార్తకు స్పందన)

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీలోని శివాలయం సేంటర్ లోని రామాలయం, పాఠ శాల,శివాలయం ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెత్త పాయింట్ ను తోల గించాలన్న విశాలాంధ్రలో వచ్చిన వార్తకు ఎట్టకేలకు స్పందన లభించింది. రాపూరు ఎంపిడిఓ భవాని ఆదేశాలతో,మండల విస్తరణాధి కారి చోరవతో రాపూరు కార్యదర్శి కవిత స్వయంగా అక్కడి చెత్త పాయింట్ ను తోలగించి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసారు.ఎవరైన ఈ ప్రాంతంలో చెత్త వెస్తె రూ.500 జరిమాన వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని బోర్డును ఏర్పాటు చెసారు.స్థానిక ప్రజలు సహకరించాలని. కార్యదర్శి కవిత స్థానికులకు విజ్ఞప్తి చేశారు.

కంబాలపల్లిలో టిడిపి సభ్యత్వం కార్డులు పంపిణీ

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని కంబాలపల్లి పంచాయతీ క్లస్టర్-4 లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వులు శివరామకృష్ణ ఆదేశాల మేరకు వెంకటగిరి కార్యాలయం నుండి వచ్చిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులను2024-2026 సంవత్సరాల కాలానికి చెందిన టిడి పి సభ్యత్వం కార్డులను కంబాల పల్లి పంచాయతీలోని చల్లటూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ బక్క శంకర్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బక్కశ్రీహరి, వార్డ్ నెంబర్ లక్ష్మమ్మ, గంటి దసయ్య, బక్క చిన పెంచలయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కలువాయి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ బదిలీ

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి పోలీస్ స్టేషన్ నందు ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కె. రమణయ్య నెల్లూరు 3టౌన్ కు బదిలీపై వెళ్లారు, కలువాయిలో దాదాపుగా ఆరు సంవత్సరాలు, ఉత్తమ సేవలు అందించారు. రమణయ్యను పలువురు అభినందించారు.

ప్రత్యేక ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమం.. తాసిల్దార్ శ్యాంసుందర్ రాజ్

విశాలాంధ్ర-కలువాయి :కలువాయి మండలంలో 29-5-2025 గురువారం రోజు ఉదయం 10 గంటలకు కలువాయి తాసిల్దారు కార్యాలయ ప్రాంగణంలో ఆత్మకూర్ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో భూ సమస్యల పరిష్కార విషయమై ప్రత్యేక ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తాసిల్దార్ శ్యాంసుందర్ రాజు తెలిపారు, ఈ కార్యక్రమాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పూర్తయిన గృహాలు-ఏఈ రామకృష్ణ

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలో ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థలో రెండు స్కీమ్‌లలో మంజూరైన గృహంలో సంఖ్యలో ప్రధాన మంత్రి అవాస్ యోజన్ పధకం క్రింద 944 గృహాలు మంజూరయ్యాయి. వాటిలో బెస్ వరకు 64 గృహాలు,గోడల వరకు 35 గృహాలు, స్లాబ్ వెసిన గృహలు 5,పూర్తయ్యాయి. 92 గృహాలు,నుడా క్రింద 608 గృహాలు మంజూరయ్యాయి. బెస్‌మెంట్ వరకు 25 గృహాలు,గోడల వరకు 24 గృహాలు, స్లాబ్ వరకు 29 గృహాలు,పూర్తి అయినవి 103 గృహాలు అయినవి హౌసింగ్ బోర్డు ఏఈ రామకృష్ణ తెలియజేసారు.వీటిలో ప్రభుత్వం యిచ్చే రూ.1లక్ష,80 వేలు సరిపోలేదని అసంపూర్తిగా ఉన్నాయని తెలియజెసారు.బెస్ మెంట్ వేసుకున్న వారికి ఎస్సీబిసి లకు రూ 50 వేలు,ఎస్టీలకు రూ.75 వేలు చోప్పున వివిధ దశల లో మంజూరు చెయడం జరిగిందని అందులో 66 మందికి రూ 20 లక్షల 67 వేలు మంజూరైనవని.స్లాబ్ 26 గృహాలు పూర్తి అయినవని,40 రిమాండ్ గృహాలు జూన్ మొదటి వారంలోపల పూర్తి చెయ్యాలని, హౌసింగ్ బోర్డు ఏఈ రామకృష్ణ తెలియ జేసారు.

అనంతబోట్లవారికండ్రికలో బీద పరామర్శలు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం అనంతబొట్లవారికండ్రికలో ఇటీవల మృతి చెందిన గద్దెకొండయ్య కుటుంబసభ్యులను సోమవారం రాజ్యసభ సభ్యుడు బీదామస్తాన్ రావు పరామర్శించాడు.ఏబి కండ్రికలో గద్దెకొండయ్య తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవ చేశాడన్నారు. చాలాకాలం తర్వాత బోగోలుకు వచ్చిన మస్తాన్ రావుకు బోగోలు మండల తెలుగుదేశం నాయకులు, పార్టీకార్యకర్తలు ఆయన అభిమానులు శాలువాలుపూలమాలలతోఘనంగాస్వాగతం పలికారు. మస్తాన్రావు నాయకులు, కార్యకర్తలు అందరినీపేరుపేరునా పలకరించి, ఆలింగనం చేసుకునిఆప్యాయంగాపలకరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాలెపాటి నాగేశ్వరరావు, పినిబోయిన సుధాకర్,షమీవుల్లా మన్నన్ బాష,తిరుపతి,అంజయ్య యాదవ్, పద్మలత,కొండాశ్రీకాంత్, జహీర్ తదితరులు ఉన్నారు.

కేవైసీ హౌస్ మ్యాపింగ్ తప్పనిసరి ఎంపీడీవో

విశాలాంధ్ర-ఉదయగిరి : రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు హౌస్ హెహెల్డ్ మ్యాపింగ్, ఈకేవైసీ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చేయించు కోవాలని ఎంపీడీవో అప్పాజీ సోమవారం తెలిపారు. మండలం లోని ప్రజలు హౌస్ హెహెల్డ్ మ్యాపింగ్ కోసం ఈకేవైసీ త్వరితగతిన కుటుంబ సభ్యులతో పూర్తి చేయించుకోవాలని కోరారు. ముఖ్యంగా గ్రామ ప్రజలుతమ పరిధిలోని సచివాలయాల సిబ్బందిని సంప్రదించాలని కోరారు ఈ సర్వే భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే కేవైసీ హౌస్ మ్యాపింగ్ తప్పనిసరి అన్నారు.

కన్నుల పండువగా కామాక్షితాయి అమ్మవారి కల్యాణోత్సవం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ శ్రీ మల్లిఖార్జునసమేత శ్రీ కామాక్షితాయి అమ్మవారి కామాక్షితాయి అమ్మ వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కన్నులపండువగా సాగిన కల్యాణోత్సవానికి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. శివనామ స్మరణతో జొన్నవాడ మార్మోగిపోయింది. స్వామి అమ్మవార్ల కల్యాణం సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిస్వామి వార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. పట్టు వస్త్రాలు తలపై పెట్టుకుని స్వామి సన్నిధికి చేరుకున్న ప్రశాంతమ్మ ఆలయ ఉత్సవ కమిటీతో కలిసి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆశీర్వదించి ఆమెకు తీర్ధ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో జొన్నవాడ ఆలయ సేవా కమిటీ ఛైర్మన్ తిరుమూరు సుధాకర్ రెడ్డి, ఈవో శ్రీనివాసులు రెడ్డి,

సర్పంచ్ పెంచలయ్య, బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి నాయకులుకమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత యే శ్రీకృష్ణుని నిజ సందేశం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలంలోని వీరంపల్లి, అక్కం పేట కొండిపాలెం, లింగారెడ్డి పాలెం, మడమనూరు, గ్రామాల్లో రైతు సిద్ధాంత ప్రచారం అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంధాల ప్రచారం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసు కోవాలన్నారు.త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుంది. ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నామన్నారు.భగవద్గీతలో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయట పడేసి మనిషికి ముక్తిని ఇస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి- ఇందూ జ్ఞాన వేదిక పొదలకూరు కమిటీ అధ్యక్షుడు సభ్యులు జి.పెంచల నరసయ్య జి. కిష్ట, పి.మధు,పి కిషోర్, పి.గాయత్రి,బి.కిష్టయ్య, ఈ.పెంచలయ్య,ఈ. శేషాద్రి, వై.పెంచలయ్య, టి.నర్సారెడ్డి,టీ.భాగ్యమ్మ, టి.కల్పన, ఎంసి సుధాకరా చారి,కె. కిష్టయ్యమురగళ్ల, వి.సునీత,బి.వెంకటేశ్వర్లు, జివిరత్నమ్మలు పాల్గొన్నారు.

మంత్రి కె.పార్ధసారధిని కలిసిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణంలోని కనిగిరి రోడ్ లో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య నివాసంలో ఆది వారం రాత్రి రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కె పార్ధసారధిని చీరాల శాసనసభ్యులు మద్దులూరి కొండయ్యతో కలిసి కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుశాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నాదెళ్ల వెంకటరమణయ్య, మాదాల మాల్యాద్రి, ముప్పవరపు వేణు ఇతర నేతలు పాల్గొన్నారు.

చలో టౌన్ హాల్- నూరుభాష ప్రతిభ ప్రోత్సాహక వేదిక

విశాలాంధ్ర-కావలి : నూరుభాష ప్రతిభ ప్రోత్సాహక బహుమతుల కార్యక్రమ సందర్భంగా కావలి శాసన సభ్యులు దగుమాటి వేంకట కృష్ణా రెడ్డిని కలసి మే నెల 31వ తేదీ ఉదయం నెల్లూరు టౌన్ హాల్‌లో జరుగు సభకు ఆహ్వానించారు. కావలి డివిజన్‌లోని నూరుభాషా సోదరీ సోదరీమణులు అత్యధికం పాల్గొనాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు హాజరవుతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నూరుభాషా సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్, గౌరవ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా , ప్రధాన కార్యదర్శి మీరా సాహెబ్ , కావలి మండల అధ్యక్షులు షేక్ ఖలీల్ ,మీడియా ప్రతినిధి షానవాజ్, షేక్ గౌస్ (రిటైర్డ్ టీచర్) షేక్ మస్తాన్, టీడీపీ నాయకులు షేక్ హజరత్, ఎంప్లాయ్ అధ్యక్షులు షేక్ ఖాజావలి, యూత్ నాయకులు షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్ట్‌కు బుర్రా మధుసూదన్‌యాదవ్ ఖండన

విశాలాంధ్ర-కందుకూరు: మైనింగ్ విషయంలో కాకాని గోవర్ధన్ రెడ్డికి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఎలాంటి సంబంధం లేదు. ఎవరో ఇచ్చిన అబద్ధపు వాంగ్మూలం ఆధారంగా కాకాని గోవర్ధన్ రెడ్డిని అరెస్ట్ చేయడం దుర్మార్గం. మైన్స్‌లో ఎలాంటి అక్రమాలు జరగలేదని మైనింగ్ శాఖ జాయింట్ ఇన్స్పెక్షన్ లో తేలింది. అయినా కక్షపూరితంగా కాకాని గోవర్ధన్ రెడ్డిని ఈ కేసులో తప్పుడు సెక్షన్ల జోడించి అరెస్టు చేశారు.చంద్రబాబు ప్రజలకిచ్చిన వాగ్దానాల అములులో విఫలమై డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు.రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో వైఎస్సార్సీపీని టార్గెట్ చేశారుసూపర్ సిక్స్ పథకాల ఊసు లేదు కానీ మా పార్టీ వారిని వందల మందిని జైలు పాలు చేస్తున్నారు, ఇంత దారుణమైన పాలన ఎన్నడూ చూడలేదుప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశం కూటమి ప్రభుత్వానికి లేదుకక్షసాధింపులు, వేధింపులు, దాడులు, దౌర్జన్యాలతో ఏడాది కాలం గడిపారు వ్యక్తిగత కక్షలు, అరెస్ట్‌లు దారుణంప్రజలన్నీ గమనిస్తున్నారు, తగిన బుద్ధి చెప్పే రోజు అతి త్వరలోనే ఉంది అని అన్నారు. ఈరోజు ప్రతిపక్ష పార్టీ నేతలు అధికార పార్టీ ఇచ్చిన హామీల గురించి ప్రశ్నిస్తున్నారన్న ఒకే ఒక్క కారణంతో వారిపై అక్రమ కేసులు పెట్టి ప్రజలను కూడా భయభ్రాంతులను గురి చేస్తున్నారని ఇది అప్రజాస్వామ్యకం అని కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

జనసేనపార్టీ బలోపేతానికి కృషి : బొబ్బేపల్లి సురేష్ నాయుడు

విశాలాంధ్ర-ముత్తుకూరు : సర్వేపల్లి నియోజకవర్గంలో గ్రామీణ స్థాయి నుంచి జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్టు జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. సోమవారం నియోజకవర్గంలోని పొదలకూరు మండలం వావింటి పర్తి గిరిజన కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఎవరైతే జనసేన వైపు మొగ్గుచూపుతున్నారో వారితో కలిసి మాట్లాడి పవన్ కళ్యాణ్ భావజాలం నచ్చి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఆయన చేస్తున్నటువంటి పంచాయతీల అభివృద్ధి కావచ్చు, అటవీ శాఖ కావచ్చు, రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో కావచ్చు, దేశ సరిహద్దుల్లో సైనికుల యొక్క పోరాటానికి అండగా ప్రజలలో దేశభక్తిని పెంపొందించే విధంగా రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలని నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తూ , ప్రజల గుండెలలో ఒక సముచిత స్థానాన్ని ఏర్పాటు చేసుకోవడం అలాగే ప్రతి ఒక్కరు కూడా కలిసికట్టుగా రాష్ట్ర అభివృద్ధిలో దేశ రక్షణలో భాగస్వామ్యం అయ్యేవిధంగా యువతలో చైతన్యం తీసుకువచ్చే విధంగా ఆయన మాట్లాడే ప్రతి మాట ఉందన్నారు. అభిమానించి గౌరవించి ఆయనతో నడవాలనే ఆలోచన కలిగినటువంటి కులమత వర్గ బేధాలు లేకుండా ముందుకు వచ్చే ప్రతి ఒక్కరికి జనసేన కండువా కప్పి

పార్టీలోకి ఆహ్వానిస్తూ వారికి అండగా ఉంటామన్నారు. ఈ యొక్క గ్రామాల పర్యటనని కొనసాగిస్తా మన్నారు. అందులో భాగంగా వాళ్ళ యొక్క సమస్యలను కూడా అడిగి తెలుసుకుని ఒక్కొక్కటి ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లే దానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు ప్రసాద్ మనోజ్, వెంకటాచలం మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, మండల నాయకులు మణి స్థానికులు పాల్గొన్నారు.